మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ

# డ్రీమ్ టైమ్స్

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 13-03-2026
పేజీలు: 8 వెల: రూ.2/-

సంపుటి:5 సంచిక 143

విలేకరులు కావలెను




తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా డ్రీమ్ టైమ్స్ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్ గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతి ,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును

8500066609

Published from Kurnool circulated all over Andhra Pradesh and Telangana All District

## 14 నుంచి తెలంగాణ పదోతరగతి పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన
- ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి

హైదరాబాద్ మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)
పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు.

-మిగతా 3 లో




## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

- హర్మూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక
- క్షేమంగా ముంబై తీరం చేరుకున్న షెన్‌లాంగ్
- ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక

ముంబై,మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)
పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం.

-మిగతా 3 లో





### డిఫెన్స్ రంగంలో
## సరికొత్త అధ్యాయం

- జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు
- శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్
- తొలిదశలో 45కోట్ల పెట్టుబడులు..750మందికి ఉపాధి
- ప్రాజెక్టుకు శంకుస్థాపనపై మంత్రి నారాయణ హర్షం

నెల్లూరు, మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)
ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు రక్షణ , తయారీ రంగాల్లోనూ ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో నెల్లూరు జిల్లాలో ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న అటానమస్ మారిటైం షిప్ యార్డుకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైం షిప్ యార్డు కావడం విశేషం. ఈ ప్రాజెక్టు ద్వారా రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక నౌకల నిర్మాణం

-మిగతా 3 లో

## దేశంలో గ్యాస్ సంక్షోభం

- కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ
- పరిస్థితులపై అధికారుల సమీక్ష




3 లో

# నీటి వినియోగంలో జాగ్రత్తలు ముఖ్యం


## భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి

- రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చే యత్నం
- జగన్ హయాంలో పెట్టుబడిదారుల పరార్
- జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు
- సంపద సృష్టిస్తేనే మెరుగైన సమాజం సాధ్యం
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు

అమరావతి మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)
నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమేనని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు.

-మిగతా 3 లో





## యుద్ధం ఆపేస్తాం

- కానీ మూడు షరతులున్నాయి
- యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే
- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు

టెహ్రాన్,
ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

-మిగతా 3 లో




### క్యాప్ జెమినీ సీఈవో
## ఐమాన్ ఎజత్‌తో లోకేశ్ భేటీ

- విశాఖలో సంస్థ ఏర్పాటుపై చర్చలు
- విశాఖ టిడిపి ఆఫీస్‌లో లోకేశ్ ప్రజాదర్బార్

విశాఖపట్నం,మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)
క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఎజత్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో క్యాప్ జెమినీ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటికే మధురవాడ ఐటీ పార్కులో హిల్-1పై 20 ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం పరిశీలించారు. అడివివరం, ఆనందపురం పరిధిలో రెండు చోట్ల సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. తాత్కాలిక కార్యకలాపాలకు

-మిగతా 4 లో

## తిరిగి స్పీకర్ స్థానంలో విధులకు ఓంబిర్లా

- తనకు ఎలాంటి భేదభావాలు లేవని ప్రకటన
- నిబంధనల మేరకే నడచుకున్నానని వెల్లడి

న్యూఢిల్లీ
విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన నేపథ్యంలో గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరిగి స్పీకర్ స్థానంలోకి వచ్చారు. అలాగే ఆయన తన పనితీరుపైనా స్పందించారు. ప్రతి ఎంపీకి లోక్‌సభలో మాట్లాడే అవకాశం కల్పించడానికి తాను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తానని అన్నారు. సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులు కారని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఎంపీల మైక్రోఫోన్లను నియంత్రించాననే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. సభలో ఎవరికీ ప్రత్యేక వెసులుబాట్లు ఉండవు. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు నడుస్తాయి. ప్రధాని, మంత్రులు కూడా ఏవయినా ప్రకటనలు చేయడానికి ముందు సభ నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలి. మైక్రోఫోన్లు ఆన్ లేక ఆఫ్ చేయడానికి స్పీకర్ వద్ద ఎలాంటి బటన్ ఉండదు. ఈ విషయం విపక్ష నేతలకు కూడా తెలుసు. మాట్లాడేందుకు అనుమతి ఉన్న సభ్యుడికి మాత్రమే మైక్రోఫోన్ ఆన్ అవుతుంది' అని తనపై విపక్షాలు కొంతకాలంగా చేస్తోన్న విమర్శలకు బిర్లా సమాధానం ఇచ్చారు. రెండ్రోజుల చర్చ అనంతరం

-మిగతా 3 లో




### ఆనాడు ఒక్కడినే..
## ఈనాడు కోట్లాదమందికి అండ

- నల్లకాలువ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు పార్టీ స్థాపన
- కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిండుగా ఉంది
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వైఎస్ జగన్

అమరావతి, మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)
పార్టీ స్థాపన సమయంలో తాను ఒక్కడినే ఉన్నానని, కానీ ఇప్పుడు కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదంతో వైసీపీ ఒక పెద్ద శక్తిగా ఎదిగిందని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ చెప్పారు. నల్లకాల్వలో ఇచ్చిన మాటే పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణమైంది. ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశ, దిశను మార్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా

-మిగతా 4 లో



### మన విదేశాంగ విధానం
## అమెరికాకు తకాట్టు

ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా పెత్తనం ఏంటి




- ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో దొరికి పోవడంతోనే అమెరికాకు దాసోహం
- లోక్‌సభలో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)
భారత విదేశాంగ విధానన్ని మోడీ అమెరికాకు తకట్టు పెట్టారని విపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రష్యా నుంచి చమురు దిగుమతులకు అమెరికా అడ్డంకులేంటని ప్రశ్నించారు. మనం చమురు ఎక్కడ కొనాలో అమెరికా నిర్ణయిస్తుందంటే మన విదేశాంగ విధానం తాకట్టు పెట్టినట్లేనని అన్నారు. హర్మూజ్ జలసంధి నుంచి పెద్ద ఎత్తున దిగుమతులు జరగాల్సి ఉంది. యుద్ధం కారణంగా దిగుమతులు ఆగిపోయాయి.

-మిగతా 3 లో

# హాల్‌టికెట్‌పై కుక్క ఫోటో. షాక్‌కు గురైన అభ్యర్థి




**న్యూఢిల్లీ మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)**
బీహార్‌లో షాకింగ్ ఘటన జరిగింది. జిల్లా కోర్టు పరీక్షల కోసం ఓ అభ్యర్థి అప్లికేషన్ దరఖాస్తు చేసుకోగా, అతనికి వచ్చిన హాల్‌టికెట్‌పై కుక్క ఫోటో ఉన్నది. దీంతో బీహార్ జిల్లా కోర్టు పరీక్షా విధానంపై విమర్శలు వెల్లువెత్తాయి. వివరాల్లోకి వేళ్తే.. రితేశ్ కుమార్ అనే అభ్యర్థి నాలుగేళ్ల క్రితం సివిల్ కోర్టులో ప్యూన్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అడ్మిట్ కార్డు(హాల్‌టికెట్)లో కుక్క ఫోటో చూసి షాక్ తిన్నాడు. హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత తన ఫోటో స్థానంలో కుక్క ఫోటో ఉన్నట్లు గుర్తించానన్నారు. ఈ ఫోటో చూసి తాను షాక్‌కు గురైనట్లు చెప్పాడు.కోర్టు పరీక్షలు నిర్వహిస్తున్న రిక్రూట్మెంట్ బోర్డుకు ఫిర్యాదు చేశాడు. తప్పును సవరించాలని అతను డిమాండ్ చేశాడు. మార్చి 15వ తేదీన బీహార్ సివిల్ కోర్టు రిక్రూట్మెంట్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఆ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు ఏదైనా గుర్తింపు కార్డును కూడా తీసుకెళ్లాల్సి ఉంటుంది.

# మిగ్-29 యుద్ధ విమానంలో విహరించిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్..



**న్యూఢిల్లీ: మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)**
సరిహద్దుల్లో సంసిద్ధతను భారత వైమానిక దళం ప్రదర్శించింది. భారతీయ వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ . మిగ్-29 యూపీజీ మల్టీరోల్ యుద్ధ విమానాహలో విహరించారు. వెస్ట్రన్ ఎయిర్ కమాండ్ ప్రాంతానికి చెందిన ఓ ఎయిర్‌బేస్ నుంచి ఆయన ఇవాళ మిగ్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. సున్నితమైన సెక్టార్ల వద్ద సెక్యూర్టీ ఆపరేషన్స్ పరీక్షించారు. ఫైటర్ పైలట్ దుస్తుల్లో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ... అప్‌గ్రేడ్ చెందిన మిగ్-29 విమానంలో ఒంటరిగా సోర్టీ నిర్వహించారు. ఐఏఎఫ్ మిగ్-29 దళంలో అత్యాధునిక వర్షన్‌కు చెందిన మిగ్-29 యూపీజీ మోడల్ యుద్ధ విమానం జత కూడింది.

# తలేఘూన్ అణు కేంద్రం ధ్వంసం



**టెల్ అవివ్ మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)**
ఇరాన్‌లో ఉన్న ఓ న్యూక్లియర్ కేంద్రాన్ని తాజా దాడుల్లో ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు పేర్కొన్నాయి. ఆ కేంద్రం నుంచి ఇరాన్ అణ్వాయుధాలను డెవలప్ చేస్తున్నదని, కీలకమైన పరీక్షలు చేపడుతున్న ఆ కేంద్రంపై దాడి చేసినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. టెహ్రాన్‌కు ఆగ్నేయంగా సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న తలేఘూన్ కాంపౌండ్‌పై ఇజ్రాయెల్ వైమానిక దళాలు దాడి చేసినట్లు ఐడీఎఫ్ చెప్పింది. ఈ కేంద్రం నుంచి ఇరాన్ ఇటీవల కాలంలో అత్యాధునిక విస్ఫోటక పదార్థాలను తయారు చేసినట్లు ఐడీఎఫ్ ఆరోపించింది.ఏఎంఏడీ ప్రాజెక్టు కోసం ఇక్కడే అత్యంత సున్నితమైన పరీక్షలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అణ్వాయుధాల తయారీ కోసం ఇరాన్ అత్యంత రహస్యంగా అమద్ ప్రాజెక్టును చేపడుతున్న విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ ప్రకారం.. అమద్ ప్రాజెక్టులో భాగంగా 1989 నుంచి 2003 వరకు తలేఘూన్ కేంద్రంలో ఇరాన్ అణ్వాయుధాలు డెవలప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2024 అక్టోబర్‌లో జరిగిన దాడిలో కూడా తలేఘూన్ కాంపౌండ్ దెబ్బతిన్నది. అయితే ఈ కాంపౌండ్‌ను మళ్లీ పునర్ నిర్మిస్తున్నారని తెలిసిందని, ఈ నేపథ్యంలో దాన్ని టార్గెట్ చేసినట్లు ఇజ్రాయెల్ మిలిటరీ చెప్పింది. తలేఘూన్ అణు కేంద్రం నుంచే ఇరాన్ అణ్వాయుధాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆధారాలు ఉన్నాయని ఇజ్రాయెల్ ఆరోపించింది.

# కేరళ సాక్షిగా 'కుంభమేళా మోనాలిసా' ప్రేమ వివాహం

**తిరువనంతపురం : మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)**
కుంభమేళా మోనాలిసాగా ప్రఖ్యాతి పొందిన భోస్లే బుధవారం ప్రేమ వివాహం చేసుకున్నారు. కేరళ రాజధాని తిరువనంతపురం సమీపంలోని శ్రీ నైనార్ దేవాలయం వేదికైంది. ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైన మహారాష్ట్రకు చెందిన ఫర్మాన్ ఖాన్‌ను ఆమె పెళ్లి చేసుకున్నారు. ఇద్దరూ ఎనిమిది నెలలుగా ప్రేమలో ఉన్నారు. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో ఫొటోల ద్వారా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన మోనాలిసా భోస్లే సోషల్ మీడియాలో వైరల్‌గా మారారు. ఆమె ఒక సినిమా షూటింగ్ కోసం కేరళ వచ్చారు. ఆమె ప్రేమ విషయం తెలిసి, కేరళలో షూటింగ్ నుంచి



మోనాలిసాను ఇంటికి తీసుకెళ్లేందుకు ఆమె తండ్రి అక్కడకు చేరుకున్నారు. విషయం తెలిసిన మోనాలిసా.. ఫర్మాన్‌తో కలిసి తంపనూర్ పోలీసులను ఆశ్రయించారు. ఆమె వయసు 18 ఏళ్లు దాటాయనే విషయాన్ని గుర్తించిన పోలీసులు ఆమెకు రక్షణ కల్పించారు. స్థానిక యువకులు ఈ వివాహ ఏర్పాట్లు చేశారు. ఎంపి ఎఎ రహీమ్, కేరళ మంత్రి వి. శివన్‌కుట్టి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ తదితర ప్రముఖులు వివాహానికి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో కొత్త దంపతులు మాట్లాడుతూ కేరళ కంటే ఉత్తమ ప్రాంతం దేశంలో లేదని అన్నారు. 'ఎక్కడైనా మీది ఏ మతం అని అడుగుతారని, కేరళలో మాత్రం మీరు సురక్షితంగా ఉన్నారా.. అని' అడుగుతారని ప్రశంసించారు.

# ప్రతి దేశానికి పునాది దాని ఇంధన భద్రతే


**న్యూఢిల్లీ మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)**
ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కారుపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. గురువారం లోక్‌సభ లో మాట్లాడిన ఆయన.. ఇంధన భద్రత విషయంలో భారత ప్రభుత్వం అమెరికా తో రాజీపడిందని ఆరోపించారు. ఈ రాజీతో వివిధ చమురు సరఫరాదారులతో తన సంబంధాలను నిర్ణయించే అధికారాన్ని అమెరికాకు కట్టబెట్టినట్లు అయ్యిందని ఆయన మండిపడ్డారు.అమెరికా -- ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంతో భారత్ సుదీర్ఘ పరిణామాలన ఎదుర్కోవాల్సి వస్తుందని



రాహుల్‌గాంధీ చెప్పారు. ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం హార్ముజ్‌జలసంధి గుండా జరుగుతుందని, జీవనాడి లాంటి ఆ జలసంధి మూతపడటం తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని అన్నారు. ముఖ్యంగా భారత్‌కు ఎక్కువ ఇబ్బందులు కలుగనున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఎందుకంటే మనం దిగుమతి చేసుకునే చమురు, సహజవాయువులో సింహభాగం హార్ముజ్ జలసంధి నుంచే సరఫరా అవుతుందని చెప్పారు. నొప్పి ఇప్పుడిప్పుడే ప్రారంభమైందని, గ్యాస్ కొరత కారణంగా ఇప్పటికే రెస్టారెంట్‌లు మూతపడుతున్నాయని రాహుల్‌గాంధీ అన్నారు. వీధి వ్యాపారులపై గ్యాస్ కొరత తీవ్ర ప్రభావం చూపుతున్నదని వ్యాఖ్యానించారు. ప్రతి దేశానికి పునాది దాని ఇంధన భద్రతేనని ఆయన నొక్కి చెప్పారు. ఇది చిన్న విషయం కాదని, మనం ఎక్కడి నుంచి చమురు కొనుగోలు చేయాలి..? రష్యా నుంచి కొనాలా వద్దా అనేవి అమెరికా నిర్ణయించడం ప్రమాదకరమని అన్నారు.

# సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులు కారు :

**న్యూఢిల్లీ మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)**
విపక్షాలు తనకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన నేపథ్యంలో ఇవాళ (గురువారం) లోక్‌సభ స్పీకర్ (రాశీని ఝుఎష్టు రాజూముఝునివతీ) ఓం బిర్లా స్పందించారు. తాను ఎల్లప్పుడూ ప్రతి ఎంపీకి సభలో మాట్లాడే అవకాశం కల్పించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులుకారని చెప్పారు.లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని ఉద్దేశించి స్పీకర్ ఓంబిర్లా ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఎంపీల మైక్రోఫోన్లను నియంత్రించాననే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. సభలో ఎవరికీ ప్రత్యేక వెసులుబాట్లు ఉండవని చెప్పారు. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు నడుస్తాయన్నారు. ప్రధాని, మంత్రులు కూడా



ఏదైనా ప్రకటన చేయడానికి ముందు సభ నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలని చెప్పారు. మైక్రోఫోన్‌లను ఆన్ లేదా ఆఫ్ చేయడానికి స్పీకర్ దగ్గర ఎలాంటి బటన్ ఉండదని అన్నారు. ఈ విషయం విపక్ష నేతలకు కూడా తెలుసని చెప్పారు. మాట్లాడేందుకు అనుమతి ఉన్న సభ్యుడికి మాత్రమే మైక్రోఫోన్ ఆన్ అవుతుందని తెలిపారు. తనపై విపక్షాలు కొంతకాలంగా చేస్తున్న విమర్శలకు ఓంబిర్లా ఈ విధంగా సమాధానం ఇచ్చారు. విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై రెండ్రోజుల చర్చ అనంతరం బుధవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. మూజుబాని ఓటుతో అది వీగిపోయింది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబెపై చర్యలు చేపట్టకపోవడం లాంటి కారణాలతో విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చాయి. అవిశ్వాస తీర్మానం ప్రక్రియ పూర్తయ్యేవరకు సభకు దూరంగా ఉన్న స్పీకర్.. తీర్మానం వీగిపోగానే మళ్లీ యథావిధిగా విధులకు హాజరయ్యారు.

# ఒక్క రాత్రే 200 రాకెట్లు ఫైర్ చేసిన హిజ్‌బుల్లా..

**జెరుసలాం మార్చి12 ( డ్రీమ్ టైమ్స్)**
లెబనాన్‌కు చెందిన ఉగ్ర సంస్థ హిజ్‌బుల్లా.. బుధవారం రాత్రి ఇజ్రాయెల్‌పై భీకర దాడికి పాల్పడింది. ఒక్క రాత్రే సుమారు 200 రాకెట్ల ను ఫైర్ చేసింది. ఇజ్రాయెల్ ఉత్తరం వైపున ఆ దాడి జరిగింది. దీంతో వేల సంఖ్యలో ఇజ్రాయిలీ ప్రజలు ప్రాణ రక్షణ కోసం షెల్టర్లకు వెళ్లి దాక్కున్నారు. హిజ్‌బుల్లా గత వారం రోజుల్లో తొలి సారి భారీ ఎత్తున బుధవారం రాత్రి దాడి చేసింది. ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై హిజ్‌బుల్లా అటాక్ చేస్తున్న విషయం తెలిసిందే.బుధవారం జరిపిన దాడిలో తొలుత ఒకేసారి సుమారు వందకు పైగా రాకెట్లను ఫైర్ చేసింది. రాత్రి 8 గంటలకు ఆ ఫైరింగ్ జరిగింది. మరో వైపు అదే సమయంలో ఇరాన్ ఓ క్షిపణిని ఇజ్రాయెల్ సెంట్రల్ రీజియన్ దిశగా ఫైర్ చేసింది. ఆ



తర్వాత రాత్రంతా హిజ్‌బుల్లా వరుసగా రాకెట్లను విడిచింది.హిజ్‌బుల్లా చేసిన దాడి గురించి తమ ప్రజలకు సరైన సమయంలో అప్‌డేట్ ఇవ్వలేకపోయినట్లు ఐడీఎఫ్ అంగీకరించింది. సోషల్ మీడియాలో వ్యాపించిన సమాచారాన్ని ఇజ్రాయిలీ దళాలు తొలుత పట్టించుకోలేదని తెలిసింది. హిజ్‌బుల్లా దాడి ప్రారంభమైన తర్వాత ఉత్తర ప్రాంత ప్రజలకు మిలిటరీ అప్‌డేట్ సందేశాలు పంపినట్లు తెలిసింది. అయితే అప్పటికే ఆలస్యం జరిగిందని, కానీ ముందుగానే ప్రజలకు హిజ్‌బుల్లా రాకెట్ దాడి గురించి వివరించాల్సి ఉందని ఐడీఎఫ్ అభిప్రాయపడింది.ఐడీఎఫ్ ప్రకారం బుధవారం రాత్రి హిజ్‌బుల్లా సుమారు 200 రాకెట్లను , 20 డ్రోన్లను ఫైర్ చేసింది. దీంట్లో చాలా వరకు రాకెట్లను ఇంటర్‌సెప్ట్ చేశారు. కొన్ని రెసిడెన్షియల్ ప్రాంతాల్లో పడ్డాయి. అన్ని డ్రోన్లను అడ్డుకున్నారు. రాకెట్లు దూసుకొస్తున్న సమయంలో.. లాంచర్లను గుర్తించి వాటిని పేల్చివేసినట్లు ఐడీఎఫ్ చెప్పింది.

# నీటి వినియోగంలో జాగ్రత్తలు ముఖ్యం

(మొదటి తరువాయి)

సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాల పారదర్శకతతో అమలుకు, ఓనర్‌షిప్ తీసుకునేందుకు సంక్షేమ లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. లబ్దిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయంబర్స్ చేసిందని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నాక్యాంటీన్ల ద్వారా 7.5 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగామని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నామని అన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలని మార్గనిర్దేశర చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రతీ ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తామని... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సాలిడ్, లిక్విడ్ మేనేజ్‌మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ఎ÷-లాంట్లకు తరలించాలని ఆదేశించారు. తడి వ్యర్థాలను కంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలని సూచించారు. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గా÷-డస్గ÷న్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలని సూచించారు. వీబీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదని... దీనికి అనుగుణంగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.

# యుద్ధం ఆపేస్తాం

(మొదటి తరువాయి)

పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

# దేశంలో గ్యాస్ సంక్షోభం

**కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ**
**పరిస్థితులపై అధికారుల సమీక్ష**




**న్యూఢిల్లీ,**
పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వశాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గృహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గృహ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, దిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయీ' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది.

## 14 నుంచి పదోతరగతి పరీక్షలు

(మొదటి తరువాయి)

అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

(మొదటి తరువాయి)

హర్మూజ్ అంతరాయాలతో భారత్‌లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్‌లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్‌నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్‌లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ , ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మూజ్‌లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగా ప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్స్‌లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్‌ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్ గా చెప్తుంటారు. అంతర్జాతీయ సముద్రయాన నిబంధనల ప్రకారం.. భద్రత, రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఏఐఎస్‌ను ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంచాలి. ఇక, ఇప్పుడు ముంబయికు షెన్‌లాంగ్.. 1,35,335 మెట్రిక్ టన్నుల చమురును మోసుకొచ్చింది. గ్రీస్‌లోని డైనకామ్ ట్యాంకర్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఈ నౌక కార్యకలాపాలు చూస్తోంది. 29 మంది సిబ్బందిలో భారతీయులతో సహా పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ జాతీయులు ఉన్నారు. కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సింధు భారతీయుడే కావడం విశేషం.

## తిరిగి స్పీకర్ స్థానంలో విధులకు ఓంబిర్లా

(మొదటి తరువాయి)

బుధవారం సాయంత్రం విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగింది. మూజువాణి ఓటుతో అది వీగిపోయింది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన భాజపా ఎంపీ నిశికాంత్ దుబెపై చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం పక్రియ పూర్తయ్యేవరకు సభకు హాజరుకాకూడదని నిర్ణయించుకున్న స్పీకర్ అది వీగిపోగానే మళ్లీ యథావిధిగా తన బాధ్యతలు చేపట్టారు.

# డిఫెన్స్ రంగంలో సరికొత్త అధ్యాయం

(మొదటి తరువాయి)

ఇక్కడ జరగనుంది. సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీంతో స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ది జరుగుతుందని చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉండటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్‌యార్డును సాగర్ డిఫెన్స్ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 750 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ సంస్థ.. అన్‌మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికల్స్ రంగంలోనూ పనిచేస్తోంది. ఇప్పటికే దేశ నౌకాదళం, ఐడెక్స్ (ఐడీఈఎక్స్), ఇతర భద్రతా సంస్థలతో పని చేస్తోంది. ఇక్కడ ఇంటెలిజెన్స్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో ఆధునిక నౌకా దళ కార్యకలాపాలకు ఈ షిప్‌యార్డు కీలకం కానుంది. మానవరహిత నౌకలు , అత్యాధునిక సాంకేతికతతో కూడిన యుద్ధ నౌకల తయారీకి ఈ కేంద్రం చిరునామాగా మారబోతోంది. ఏపీని కేవలం ఐటీ రంగంలోనే కాకుండా.. తయారీ, రక్షణ రంగాల్లో కూడా దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి.. ప్రపంచ స్థాయి నౌకల తయారీని ఇక్కడి నుంచే ప్రారంభించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. జువ్వలదిన్నె పోర్ట్ ఆధారంగా ఈ ప్రాంతం రానున్న రోజుల్లో భారీ పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందనుంది. నెల్లూరు జిల్లాలో సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేయడం గర్వకారణమని మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే మొదటి కేంద్రంగా రూపుదిద్దుకోబోతున్న ఈ ప్రాజెక్టు భారతదేశ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుందని పేర్కొన్నారు. గురువారం నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు సముద్ర సాంకేతికతలో నూతన ఆవిష్కరణలకు దారి తీస్తూ, మత్స్యకార రంగం, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఊతమివ్వనుందని తెలిపారు. తీర ప్రాంత పర్యవేక్షణ, భద్రత, రక్షణ సిద్ధతను మరింత బలపరచడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని చెప్పుకొచ్చారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నెల్లూరు జిల్లా జువ్వలదిన్నేకు తీసుకురావటంలో కృషి చేసిన మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు.

### ఎలక్ట్రిక్ బస్సుల ముసుగులో
## ఆర్టీసీని ప్రయివేటీకరించే కుట్ర

(మొదటి తరువాయి)

హరీశ్‌రావు హామీ ఇచ్చారు. ఒకవైపు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి సంస్థను కాపాడుకోవాలని కార్మికులు పోరాడుతున్నారని అన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం ఒక్కొక్క విభాగాన్ని ప్రయివేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, వారికే సబ్సిడీలు ఇస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. ప్రయివేట్ కంపెనీలతో ఏకంగా రెండు వేల బస్సుల సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నదని వివరించారు. ఎలక్ట్రిక్ బస్సుల ముసుగులో ఆర్టీసీని ప్రయివేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడానికి కాంగ్రెస్ సర్కార్ కంకణం కట్టుకున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే సబ్సిడీలను నేరుగా ఆర్టీసీకే ఇప్పించి, సంస్థ సొంతంగా బస్సులు కొనుగోలు చేసుకునేలా పథకంలో సవరణలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. జీరో టికెట్ అమలు కోసం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తామంటూ ప్రభుత్వం చెప్పిందని గుర్తు చేశారు. ఇపుడు అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయమని విమర్శించారు. గత రెండేండ్లుగా ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని ఆర్టీసీపైనే మోపడం వల్ల సంస్థ ఆర్థికంగా కుదేలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఇప్పటికీ రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయనీ, 2025 పీఆర్సీ సైతం అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీలో దాచుకున్న పొదుపు మొత్తాలకు కాంగ్రెస్ ప్రభుత్వం 23 నెలలుగా వడ్డీ చెల్లించడం లేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత ప్రయాణం పథకం సజావుగా సాగుతోందని డబ్బా కొట్టుకుంటున్న ప్రభుత్వం రద్దీకి సరిపడా కొత్త బస్సులు కొనడంలో, సిబ్బందిని నియమించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సిబ్బంది కొరతతో ఉన్న కార్మికులపై తీవ్ర పని భారం పడుతోందనీ, ఆ ఒత్తిడి వల్ల కార్మికులు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని వివరించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## మన విదేశాంగ విధానం అమెరికాకు తకాట్టు

(మొదటి తరువాయి)

ఇది ఆరంభం మాత్రమే. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది. మనం ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తోంది. రష్యా నుంచి చమురు కొనాలో..?వద్దో..? మనకు మనం నిర్ణయించుకోవాలి. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకు..? భారత్ వంటి పెద్ద దేశానికి మరోదేశం అనుమతి ఎందుకు..? ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆలోచించాను. నా ప్రశ్నకు సమాధానం ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికింది. ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రభావం ఎల్‌పీజీ దిగుమతులపై పడినట్లు ఉంది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలను పెట్రోలియం మంత్రే అంగీకరించారని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. ఇవి దుమారం రేపాయి. దీంతో స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. నోటీసు ఇచ్చిన అంశంపైనే మాట్లాడాలని సూచించారు. సభ్యుల ఇష్టాఇష్టాల మేరకు సభ నడవదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. ఎప్‌స్టీన్ అంటూ లోక్‌సభలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆ గందరగోళం మధ్యే మంత్రి మాట్లాడారు. ఇరాన్, అమెరికా - ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరతతో భారతదేశం అల్లాడుతోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత పరిస్థితికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుందన్నారు. అమెరికా - ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు హోర్ముజ్ జల సంధి నుంచి వస్తుందని వివరించారు. ప్రస్తుతం ఆ జల సంధిని మూసివేశారని పేర్కొన్నారు. గ్యాస్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు మూతపడ్డాయని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. దేశానికి పునాది ఇంధన భద్రత అని అభివర్ణించారు. భారత్ వ్యవహారాలను అమెరికా శాసిస్తోందని మండిపడ్డారు. యూఎస్ అనుమతి లేకుంటే ముడి చమురు కొనుగోలు చేయ్యారా? అంటూ వ్యంగ్యంగా కేంద్రాన్ని నిలదీశారు. భారత్ వంటి పెద్ద దేశానికి మరో దేశం అనుమతి అవసరమా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పెట్రోలియం మంత్రికి ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే రాహుల్ మైక్‌ను స్పీకర్ ఓం బిర్లా కట్ చేశారు. అంతలో సభలోని హర్దీప్ సింగ్ స్పందిస్తూ.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## . ధాన్యం ఎగుమతి ,దిగుమతులను సమీక్షించాలి !



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దుకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రాల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా÷-యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది.ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యాసవరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.కంపెనీ దగ్గర కొన్న విత్తనాలు సరిగ్గా మొలవకపోయినా, తగిన దిగబడి రాకపోయినా తర్వాత వ్యవసాయ సీజన్ లోపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 2001 విత్తన బిల్లులో ఉంది. కానీ ఈ తాజా బిల్లు ప్రకారం కంపెనీ విత్తనాలు రెండుసార్లు మొలవకపోయినా, సరైన దిగుబడులు రాకపోయినా ఆ రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదు. మూడవసారి ఆ కంపెనీ విత్తనాలు విఫలమైతే ఆ కంపెనీ ప్రభుత్వానికి ఫెనాల్టీ చెల్లించాలని బిల్లులో ఉంది కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదు.పంటల బీమా చట్టం' కార్పొరేట్ కంపెనీలకు ధీమా కల్పిస్తున్నది కానీ రైతులకు కాదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆపరేషన్ గైడ్‌లైన్స్ మాత్రం వివరంగా ఉన్నాయి. ఆచరణలో ఈ పద్దు కింద ప్రతి సంవత్సరం కేటాయించే రూ.15 వేల కోట్లలో ఐదు వేల కోట్లు కూడా రైతులకు చేరడం లేదు. రూ.10 వేల కోట్లను కార్పొరేట్ బీమా కంపెనీలు మింగేస్తున్నాయి. వాతావరణం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంటేషన్‌లో ప్రైవేట్ కంపెనీల డేటాను వాడుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ బీమా కంపెనీలు డమ్మీలుగా మిగిలిపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీదే పెత్తనం, వారే దోచేస్తున్నారు.వ్యవసాయానికి సంబంధించి పురుగు మందులలో అత్యంత దోపిడి జరుగుతున్నది. 100 రూపాయల మందుని వెయ్యి రూపాయలకు, 300 రుపాయలది 3 వేలకు అమ్ముతూ వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. దీనికి కారణం 'నూతన పురుగు మందుల విధానం'లో ఎం.ఆర్.పి విధానం పాటించాలని లేకపోవడమే. పురుగులను చంపడానికి ఆ ద్రావకంలో ఎంత శాతం ముందు ఉండాలో అది ఉండక పోయినా వ్యాపారస్థులను అడిగేవారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ చర్చించాలి. ఇందుకు తగిన సమయం ఇదే. సమగ్ర వ్యవసాయ విధానం,ఎగుమతులు దిగుమతులపై చర్చించాలి. దేశీయ పంటలను పండించుకుని తినేలా వ్యవస్థీకృత పద్ధతిని తీసుకుని రావాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలపడుతుంది. మన రైతులు ఆనందంగా ఉంటారు.

# సీఈసీ తొలగింపు నోటీసులపై 200 మంది ఎంపీల సంతకాలు..!



న్యూఢిల్లీ : మార్చి12 ( డ్రీమ్ టైమ్స్) దేశ చరిత్రలోనే తొలిసారి విపక్ష ఎంపీలు ఎన్నికల ప్రధాన కమిషనం జ్ఞానేశ్‌కుమార్ ను విధుల నుంచి తొలగించాలని కోరుతూ నోటీస్ ఇవ్వబోతున్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నోటీస్‌పై ఇప్పటికే దాదాపుగా 200 మంది ఎంపీలు సంతకాలు చేసినట్లు వెల్లడించాయి. అందులో 130 మంది లోక్‌సభ సభ్యులు 63 మంది రాజ్యసభ సభ్యుల ఉన్నట్లు పేర్కొన్నాయి.ఈ మేరకు శుక్రవారం లోక్‌సభలోగానీ, రాజ్యసభలోగానీ ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను తొలగించాలని కోరుతూ ప్రతిపక్షాలు తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎన్నికల ప్రధాన కమిషనర్ తొలగింపు నోటీస్‌పై ఎంపీలు ఉత్సాహంగా సంతకాలు చేస్తున్నారని, ఇప్పటికే నోటీస్ ఇచ్చేందుకు అవసరమైన ఎంపీల సంఖ్య పూర్తయ్యిందని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ గురువారం చెప్పినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ నిబంధనల ప్రకారం.. ఎన్నికల ప్రధాన కమిషనర్ తొలగింపు కోరుతూ నోటీస్ ఇవ్వాలంటే ఆ నోటీస్‌పై కనీసం 100 మంది లోక్‌సభ సభ్యులు, కనీసం 50 మంది రాజ్యసభ సభ్యులు సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఆ సంఖ్య ఇప్పటికే దాటినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రతిపక్ష ఇండి కూటమి పార్టీలకు చెందిన ఎంపీలు ఈ నోటీస్‌పై సంతకాలు చేసినట్లు సమాచారం. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీలు కూడా సంతకాలు పెట్టినట్లు తెలుస్తున్నది. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అధికార బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో ఆయన తొలగింపును కోరుతూ ఎంపీలు నోటీస్ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.


# ఆనాడు ఒక్కడినే.. ఈనాడు కోట్లాదమందికి అండ

(మొదటి తరువాయి)



జరుపుకుంది. 2011 మార్చి 12న స్థాపించబడిన వైసీపీ.. ఇప్పుడు 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మరణం తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని జగన్ నల్లకాల్వలో ఇచ్చిన మాట ఆ పార్టీ స్థాపనకు పునాది వేసింది. ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పడంతో.. ఇచ్చిన మాట కోసం ఆ పార్టీని వదిలి, వైయస్సార్సీపీని జగన్ స్థాపించారు. 'అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలో నూ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ప్రజల కోసం పోరాటం చేశా. మొదటి నుంచీ ప్రజలు, దేవుడ్నే నమ్ముకుని ముందుకు సాగా. వైసీపీ ఆవిర్భావం తర్వాత దేశ రాజకీయాల్లో కూడా మార్పులు కనిపించాయి. వైసీపీ కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ నిలుస్తుంది. ఈ పార్టీ కొన్ని కోట్ల మంది ప్రజలదని అన్నారు. అందరి ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా పార్టీ నిలిచింది. పార్టీ లోపల ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తాం. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. వైసీపీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ తెలిపారు. ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైయస్సార్‌ను అభిమానించే ప్రతి గుండెకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇంకా వైయస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైఎస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. వైయస్సార్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించిన వైఎస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు.

# సూసైడ్ బోట్‌తో ఇరాన్ దాడి.. ఇరాకీ జలాల్లో భారతీయ వ్యక్తి మృతి



బాగ్దాద్ మార్చి12 ( డ్రీమ్ టైమ్స్) ఇరాక్ సముద్ర జలాల సమీపంలో అమెరికాకు చెందిన ఆయిల్ ట్యాంకర్‌ను సూసైడ్ బోట్( ద్వారా ఇరాన్ పేల్చివేసింది. చమురు ట్యాంకర్‌పై అండర్ వాటర్ డ్రోన్ అటాక్ జరిగిన ఘటనలో ఓ భారతీయ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆయిల్ ట్యాంకర్ సేఫ్‌సీ విష్ణుపై ఇరాన్ అటాక్ చేసింది. ఇరాన్ ఆధీన జలాల్లో ఉన్న ఖోర్ అల్ జుబైర్ పోర్టు వద్ద ఈ దాడి జరిగింది. హోర్ముజ్ జలసంధి నుంచి వెళ్లే ప్రతి ఇంధన ట్యాంకర్‌ను పేల్చివేస్తామని ఇరాన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ ఇంధన నౌకలో ఉన్న మరో 15 మంది భారతీయ సిబ్బందిని సురక్షితంగా తరలించారు.బాగ్దాద్‌లోని భారతీయ ఎంబసీ ఈ విషయాన్ని పేర్కొన్నది. ఆ దాడికి పాల్పడింది తామే అని ఇరాన్ బాధ్యత ప్రకటించింది. పెర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో తాజాగా రెండు ఆయిల్ ట్యాంకర్లను అండర్‌వాటర్ డ్రోన్ అటాక్‌తో పేల్చినట్లు ఇరాన్ వెల్లడించింది. సేఫ్‌సీ విష్ణుతో పాటు జెఫిరోస్ నౌకలను ఇరాన్ అటాక్ చేసింది. అమెరికాకు చెందిన సేఫ్‌సీ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ సేఫ్‌సీ విష్ణు నౌక చెందింది. ఇరాక్‌లోని అధికారులు, భారతీయ నావికులతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు భారతీయ ఎంబసీ పేర్కొన్నది.

# క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఎజత్‌తో లోకేశ్ భేటీ

(మొదటి తరువాయి)



సెంట్రల్ పార్కు సమీపంలో ఓ ప్రైవేటు భవనాన్ని ఎంపిక చేశారు. అలాగే విశాఖ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఐటి సంస్థలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నామని అన్నారు. ఇకపోతే మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం జిల్లాలో గురువారం పర్యటించారు. విపలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 83వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. లోకేశ్ దృష్టికి ప్రజలు పలు సమస్యలను తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.

# మోడీజి-ఎల్‌పిజి'

## ప్రతిపక్షాల నిరసన




న్యూఢిల్లీ :మార్చి12 ( డ్రీమ్ టైమ్స్) 'మోడీజి -ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్ (పేరు-నరేంద్రమోడీ, పని- లంగిపోవడం)', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంకగాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురువుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- చైర్ పర్సన్ మాబున్నిసా
- దేశంలో ఉన్నత పదవుల్లో మహిళలే ప్రధాన పాత్ర
- మహిళలను గౌరవించే చోట ,దేవతలు కొలువై ఉంటారన్న కమిషనర్
- శానిటేషన్ మహిళా సిబ్బందికి సన్మానం







**నంద్యాల ప్రతినిధి, మార్చి 12 (డ్రీమ్ టైమ్స్)**

దేశంలో ఉన్నత పదవుల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతస్థాయికి చేరుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నీసా పేర్కొన్నారు. మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారన్నారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ మాబున్నిసా, కమిషనర్ బండి శేషన్న, వైస్ చైర్మన్ పామ్ షావలి, కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు సముచిత స్థానాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో శానిటేషన్ మహిళా సిబ్బందికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. కుటుంబాన్ని చక్కదిద్దుకొని, పిల్లలు, భర్త కు అన్ని సౌకర్యాలు కల్పించి పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది ప్రతి ఒక్కరి నీ పేరు, పేరున అభినందిస్తున్నట్టు చెప్పారు. ప్రతి రంగంలో మహిళలు ఒక శక్తిగా రాణించడం గర్వించదగ్గ విషయం అన్నారు. మహిళలు ఓర్పు, సహనంతో ముందుకు సాగాలన్నారు. సమాజంలో గౌరవాన్ని తగ్గించుకోకుండా మనపై మనం విశ్వాసం పెంచుకోవాలన్నారు. కుటుంబంలో బార్యాభర్తలు పిల్లలకు చిన్న తనం నుంచి సమాజంలో జరుగుతున్న విషయాలు తెలియజేసి భవిషత్తు ఉన్నతంగా మలుచుకోవచ్చన్నారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, ప్రతి రంగంలో ముందుకు సాగిపోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ నెల 8 న జరిగిందన్నారు. మహిళలకు సముచితస్తానం ఇవ్వాలని శానిటేషన్ మహిళా సిబ్బందికి సన్మానం చేయాలని నిచ్చయించుకొని ఈ రోజు సన్మానం చేస్తున్నామన్నారు. మహిళలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, మహోన్నత సేవలకు సత్కరించి గౌరవించాలన్నారు. మహిళలు ఉంటేనే పురుషులు ఉంటారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. రాజకీయంగా ప్రభుత్వాలు మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. రాజకీయాల్లో సైతం మహిళలు రాణిస్తున్నారన్నారు. చైర్మెన్ మాబున్నిసా చక్కటి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. దేశంలో ప్రథమ పౌరురాలు, ఆర్థిక మంత్రి, హోం మంత్రి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మెన్ అందరూ మహిళలే అని గుర్తుచేశారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న రెగ్యులర్ సిబ్బందికి మాత్రమే వారికి ఇచ్చే దుస్తులు, సబ్బులు, చెప్పులు, గ్లౌజు లు, కొబ్బరి నూనెలు అందిస్తారని, అప్ కాస్ సిబ్బందికి ఎక్కడా ఈ వస్తువులు ఇవ్వరని నంద్యాల లో బడ్జెట్ రూపొందించి అన్ని వస్తువులు ఇవ్వడం రాష్ట్రంలో ప్రథమం అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రొటెక్షన్ గ్రూపునకు చేరుకున్న ఘనత మీ కష్టంతోనే సాధ్యమైందని సిబ్బందిని, అధికారులను అభినందించారు. ఏప్రిల్ 1 నుంచి ప్రత్యేక టీం వస్తుందని నంద్యాలలో టాయిలెట్స్, కాల్వలు, పార్కులు, ప్లే గ్రౌండ్స్, వీధులు, డంపింగ్ యార్డ్ శుభ్రంగా పెట్టేందుకు వస్తున్న ఈ బృందానికి అందరూ సహకరించాలన్నారు. నంద్యాలలో ప్రతి ఒక్కరు కష్టపడితే భారతదేశంలో కీర్తించే స్థాయికి వస్తుందన్నారు. మహిళలు అందరికీ వందనాలు తెలిపారు. అనంతరం ఆప్ కాస్ సిబ్బందికి సబ్బులు, నూనె బాటిల్స్ అందించారు. కార్యక్రమంలోశానిటేషన్ అధికారులు మురళీధర్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 15 లక్షల రూపాయల వ్యయంతో గ్రావెల్ రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు మార్చి 12 డ్రీమ్స్ టైమ్స్**

రైల్వే కోడూరు మండలం రాఘవరాజుపురం పంచాయతీ పరిధిలోని గంగురాజు పురం నుంచి తూర్పుపల్లి వరకు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు ఖఖణూ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూఈ రోడ్డు నిర్మాణంతో స్థానిక రైతులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. పంటల రవాణా సౌకర్యం మెరుగుపడి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ రోడ్డు కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తుల కోరిక నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీణూ కూటమి నాయకులు, డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుంట్ల జయప్రకాష్, రైల్వే కోడూరు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోకలమణి, రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కొమ్మ శివ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 19న కర్నూలులో పంచాంగ శ్రవణం ఏర్పాటు



**నంద్యాల/కర్నూలు, మార్చి 12 (డ్రీమ్ టైమ్స్):**

పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న విష్ణు సహస్రనామ, లలితా సహస్రనామ పారాయణం, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆ శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. కర్నూలు నగరం, రెవెన్యూ కాలనీలోని భరతమాత మందిరంలో ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు బ్రహ్మశ్రీ నంద్యాల హరినాధ శర్మచే ఉగాది పంచాంగ పఠనం, మల్లెల పెద్ద పుల్లారెడ్డి బృందంచే శ్రీ విష్ణు సహస్రనామ, లలితా సహస్రనామ పారాయణం, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్యానరును భరతమాత మందిరం సమూహదేవస్థానం కమిటీ ఆలయ కమిటీ అధ్యక్షులు సందడి మహేశ్వర్, ఉపాధ్యక్షులు ఎస్.వి. నారాయణరెడ్డి, కె. వసుంధరమ్మ, సహ కార్యదర్శి ఎన్.చంద్రారెడ్డి, భరతమాత భక్తమండలి వై.లావణ్య, తులశమ్మ, కె.వేదవతి, టి.పద్మావతి, ఎస్.శకుంతలమ్మ, లీలావతి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని భారతీయ కాలమాన, జ్యోతిష్యాస్త్రంపై అవగాహన కల్పించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ ఆవిర్భావ దినోత్సవం.





**శిరివెళ్ళ.( డ్రీమ్ టైమ్స్)**

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కందుల ప్రసాద్ రెడ్డి ఇతర ప్రముఖులు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు .ఈ సందర్భంగా కందుల ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే సంచలన రాజకీయాలకు సంక్షేమ అభివృద్ధి పథకాలకు ప్రజా రంజక పాలన అందించిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు.

# భూమా అంటేనే క్యాడర్ కు ధీమా.









**శిరివెళ్ళ. (డ్రీమ్ టైమ్స్)**

మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో మాజీ ఎంపీ భూమా నాగిరెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మీ రెడ్డి, మాజీ సర్పంచ్ కమత పుల్లారెడ్డి, టిడిపి యువ నాయకులు సత్తార్ నాగిరెడ్డి, ఎదుర్ల నాగ సురేష్ మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి అంటేనే కార్యకర్తలకు క్యాడర్ కు ఒక భూమా లాంటిదని బొమ్మ సేవలను కొనియాడారు.

రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి గుర్తింపు కలిగినటువంటి పొలిటికల్ లీడర్ స్వర్గీయ శ్రీ భూమా నాయుడు గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు వాహనాలను విక్రయిస్తే చర్యలు-డిటీవో శివారెడ్డి

-వాహనాల షోరూముల్లో ఆర్టీవో అధికారుల తనిఖీలు





**నంద్యాల ప్రతినిధి, మార్చి 12 (డ్రీమ్ టైమ్స్):**

నంద్యాల జిల్లా పరిధిలోని షో రూముల్లో వాహనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి శివారెడ్డి హెచ్చరించారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహనాల షో రూముల్లో వాహనాలు అధిక ధరలకు విక్రయించకుండా గురువారం తనికీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధం కారణంగా వాహనాలు అధిక ధరలకు విక్రయించకూడదని, ముందస్తుగా అన్ని వాహనాల షో రూముల్లో అధికారులతో తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలిస్తున్నామన్నారు. ప్రజలు ఒక విషయాన్ని గమనించాలని ఆర్టీవో అధికారులు ప్రజలతో స్నేహభావంతో ఉన్నారని, సమస్యలు ఎదురైతే నేరుగా కలిసి సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్నారు.

# పరీక్షా భయాన్ని వీడి.. ప్రతిభను చాటండి"

"10 వ తరగతి విద్యార్థులకు ఘనంగా నిర్వహించిన "సరస్వతి పూజ"లో ఉపాధ్యాయులు.





**తనకల్లు మార్చి 12 డ్రీమ్ టైమ్స్ న్యూస్**
తనకల్లులోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు మానసిక ప్రశాంతతతో పరీక్షలు వ్రాసి, ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటూ పాఠశాల ప్రాంగణంలో "సరస్వతి పూజ" కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, పరీక్షల పట్ల భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని సూచించారు. సరస్వతి దేవి అనుగ్రహంతో విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులందరితో కలిసి సామూహిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరీక్షలకు అవసరమైన పెన్నులు, ప్యాడ్లు హాల్ టికెట్లు ఇతర సామగ్రిని పూజలో ఉంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం







**నంద్యాల ప్రతినిధి, మార్చి 12 (డ్రీమ్ టైమ్స్):**
నంద్యాల పట్టణం, పద్మావతినగర్ లోని నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, డాక్టర్ అరుణ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహానంది మండలం బుక్కాపురం గ్రామం సచివాలయం సమీపంలో చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ వినోద్ కుమార్, స్త్రీ ప్రసూతి, సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ అరుణకుమారి, ఎముకలు కీళ్ల వ్యాధిని నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్ , గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమాభి, కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ పద్మ ప్రియాంక తదితరులు ఉచితంగా వైద్య సేవలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధికి కొత్త బాట..



















**నంద్యాల ప్రతినిధి, మార్చి 12 (డ్రీమ్ టైమ్స్):**
ఒకప్పుడు రసాయనిక ఎరువుల వాడకంతో అప్పుల పాలై, పంట దిగుబడి తగ్గడంతో సతమతమైన రైతులు ఇప్పుడు కొత్త ఆశలతో పురోగమిస్తున్నారు. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చక్రవర్తులపల్లి గ్రామానికి చెందిన రైతు బి.జయరామిరెడ్డి ఆదర్శవంతమైన ప్రకృతి వ్యవసాయం ద్వారా ఈ మార్పునకు శ్రీకారం చుట్టారు. తన 6 ఎకరాల పొలంలో ఆయన సాధించిన విజయాలు, ఇప్పుడు తోటి రైతులకు స్ఫూర్తినిస్తున్నాయి. కష్టాల నుంచి ప్రకృతి మార్గానికి: ప్రారంభంలో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకంతో జయరాంరెడ్డి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధిక ఖర్చులు, భూసారం తగ్గడం, తక్కువ దిగుబడులు ఆయన్ని నిరాశలోకి నెట్టాయి. ఈ పరిస్థితుల్లో 2016లో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (జన్రా) సిద్దయ్య ఆయనకు ప్రకృతి వ్యవసాయం గురించి పరిచయం చేశారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పాలేకర్ గుంటూరులో నిర్వహించిన తొమ్మిది రోజుల శిక్షణలో పాల్గొని బీజామృతం, ఘన, ద్రవ జీవామృతాలు, ప్రకృతి వనరులతో కషాయాలు తయారీ, వాటి వినియోగంపై పూర్తి అవగాహన పొందారు. ఆ శిక్షణ ఆయన జీవితంలో ఒక మలుపు.

**అద్భుతమైన ఫలితాలు, ఆర్థికాభివృద్ధి:**
ఆ సమయంలో జయరామిరెడ్డి గారు 1.75 ఎకరాలలో నిమ్మ ,సజ్జ సాగు చేస్తున్నారు. వరుస నష్టాల వల్ల నిమ్మ తోటను తొలగించాలనుకున్నారు. అయితే సిఆర్పీ సిద్ధయ్య సూచనల ప్రకారం 2017లో కేవలం ఒక నాటు ఆవుతో ప్రకృతి వ్యవసాయం మొదలుపెట్టారు. 200 నిమ్మ చెట్లకు ఒక్కొక్క చెట్టుకు 5కిలోల చొప్పున ఘన జీవామృతం వేశారు. అలాగే ప్రతి పది రోజులకు ఒకసారి ద్రవ జీవామృతం 50 లీటర్ల చొప్పున పిచ్చికారి చేశారు. పురుగు మరియు తెగుళ్ళ నివారణ కొరకు అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం ఆరు లీటర్లు వాడారు. ఈ విధంగా పంటలపై ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించి అద్భుతమైన ఫలితాలు సాధించారు. కేవలం రూ. 50,000 పెట్టుబడితో, నిమ్మ పంట ద్వారా రూ. 3,36,000, సజ్జ పంట ద్వారా రూ. 4,000 ఆదాయం పొందారు.

**వినూత్న పద్ధతులు:**

**ఏ గ్రేడ్ మోడల్ 5-లేయర్ మోడల్, ఏటీఎం మోడల్**

ఆయన కేవలం నిమ్మ తోటలకే పరిమితం కాలేదు. 2018లో 3 సెంట్ల విస్తీర్ణంలో 36x36 మోడల్‌ను (5-లేయర్ మోడల్) ప్రారంభించారు. ఇందులో మామిడి, జామ, బొప్పాయి, క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి వంటి దుంపలు, తీగజాతి, కూరగాయలు, ఆకుకూరలు, మొక్కలను సాగు చేస్తున్నారు. ఈ పంటలను తమ కుటుంబ అవసరాలకు ఉపయోగించుకుంటూ, మిగిలిన వాటిని గ్రామంలో ఉచితంగా పంపిణీ చేసి, ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి పెరిగేలా చేశారు. ఇప్పుడు, ఆయన "ఏటీఎం (అూఅఎ ుఙఎవ వీశీఅవఎ) మోడల్" కూడా నిర్వహిస్తున్నారు. 25 సెంట్ల భూమిలో 10 రకాల కూరగాయలు, 5 రకాల ఆకుకూరలు, పూల మొక్కలు సాగు చేస్తూ, ప్రతి వారం రూ. 3,500 ఆదాయం పొందుతున్నారు. ఇది నిరంతరం ఆదాయాన్ని అందిస్తుంది.

**సమాజానికి సేవ:**
2019లో తోటి రైతులకు సహకరించేందుకు ఆయన ఒక నాన్-పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ దుకాణాన్ని ప్రారంభించారు. ఇక్కడ ఆయన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ధరకు అందిస్తూ, రసాయనిక వ్యవసాయం నుండి ప్రకృతి వ్యవసాయానికి మారడానికి రైతులకు సహాయం చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన అధికారులు, మొదట ఐసీఆర్‌పీగా, ఆ తరువాత యూనిట్ ఇన్‌చార్జ్‌గా, ప్రస్తుతం జిల్లా మోడల్ మేకర్ ట్రైనీగా పదోన్నతి కల్పించారు.

**భవిష్యత్ ప్రణాళిక:**
ప్రస్తుతం ఆయన ఆరు ఎకరాల భూమిలో వివిధ పంటల సమగ్ర వ్యవసాయాన్ని చేస్తున్నారు. నాలుగు ఎకరాలలో పామ్ ఆయిల్, అరటి, మొక్కజొన్న, ఆకుకూరలు, పెసర్లు, అలసందలు, మినుములు, నువ్వులు వంటి పంటలను సాగు చేస్తు ఏటా రూ. 2,60,000 నికర ఆదాయం పొందుతున్నారు. అదనంగా 1.75 ఎకరాల్లో ఏ గ్రేడ్ ప్రకృతి వ్యవసాయ మోడల్ అమలు చేస్తూ ప్రధాన పంటగా నిమ్మను సాగు చేస్తున్నారు. ఈ తోటలో మామిడి, జామ, సపోటా, సీతాఫలం, బొప్పాయి, నేరేడు, ఆముదం, పసుపు, చెరకు, బంతి పూల మొక్కలను సాగు చేస్తూ, ఏటా రూ. 3,60,000 నికర ఆదాయం పొందుతున్నారు. ఇదే కాకుండా ఆయన 25 సెంట్లలో ఏటీఎం మోడల్ను ఏర్పాటు చేసి కూరగాయలు మరియు ఆకుకూరలను నిరంతరం ఉత్పత్తి చేస్తున్నారు. దీనితో పాటు డైరీ ఫామ్ నిర్వహిస్తూ, ఎరువుల కోసం ఆవులను పోషిస్తున్నారు. భవిష్యత్తులో మరింత భూమిని కౌలుకు తీసుకొని ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని, పాఠశాలలు, వసతిగృహాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసి రసాయన రహిత ఆహారం గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.
రైతు జయరాంరెడ్డి కృషి, పట్టుదల, సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శం. ఆయన ప్రయాణం ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆర్థికంగా, పర్యావరణపరంగా నిలదొక్కుకోవచ్చని నిరూపిస్తోంది.

# రాష్ట్రంలో అతి పెద్ద భారీ కేక్ కట్ చేసిన కంప రాజు రాజేష్ గౌడ్.



**శిరివెళ్ళ. (డ్రీమ్ టైమ్స్**
మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో వైసీపీ జెండా పండుగ అంబరాన్ని అంటింది. గ్రామంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భారీ కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు పంచిపెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మరియు వైసీపీ జెండాతో ఉన్నటువంటి భారీ కేకును రాష్ట్ర చరిత్రలోనే అరుదైన కేక్ తయారు చేయించి కట్ చేయడం సంచలన అభిమానానికి మారుపేరుగా నిలిచారు. వైసీపీ నాయకులు సర్పంచ్ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ మాజీ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు మాజీ ఆలయ చైర్మన్లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు వైస్ చైర్మన్లు అంతా ఏకతాటిపై తరలివచ్చి వైసీపీ జెండా పండుగలో పాల్గొనడం పార్టీ బలోపేతానికి సంకేతంగా నిలిచారు. ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బీజేంద్రరెడ్డి పై ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంటూ జై గంగుల జై జగనన్న అంటూ నినాదాలు మారుమోగాయి. ఈ సందర్భంగా వైసీపీ యువనేత కంపరాజు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా పార్టీ ఏర్పడిందని మాట తప్పని. మడమ తిప్పని ప్రజలకు ఇచ్చిన హామీని ఎంతటి కష్టంలో ఉన్న నెరవేర్చగల సత్తా ఉన్న ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రజా గుండెల్లో వైఎస్సార్‌సీపీ 15 ఏళ్ల నమ్మకం నుండి 16 సంవత్సరాల ప్రస్థానంలోకి అడుగుపెడుతూ మరో పోరాటానికి సిద్ధం అవుతోందన్నారు. వైఎస్సార్ ఆశయాల వారసులు రాష్ట్రంలో జగనన్న ఆళ్లగడ్డలో గంగుల నాని అన్న అని అన్నారు. 15 ఏళ్ల వైఎస్ జగన్ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం!, కష్టాల నుంచి కోట్లాది మంది ఆశల వరకు. వైఎస్సార్‌సీపీ 15 ఏళ్ల విజయగాథగా కొనసాగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేటితో 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెడుతోందని 2011 మార్చి 12న ఇడుపులపాయ సాక్షిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాటిన చిన్న మొక్క నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిందని కంప రాజు రాజేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మహాదేవపురం గ్రామంలో పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా.. ఓదార్పు యాత్ర ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన జగన్ గారు, 2011లో వైఎస్సార్‌సీపీని స్థాపించారని 15 ఏళ్ల ఈ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జననేతగా ప్రజలకు చేరువయ్యారన్నారు. నాటి నుండి సాగిన జగన్ మోహన్ రెడ్డి పోరాటం అమోఘం, అసాధారణం అని అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపు అన్నారు. జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక పార్టీగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. జననేత జగన్ మోహన్ రెడ్డి రాజకీయ తెరపై తనదైన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. 15 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్క వైసీపీ నేతలకు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు సరికొత్త ఉత్సాహంతో పార్టీని మరింత భలోపతం చేయాలని, రానున్న ఎన్నికల్లో మరోసారి రాష్ట్రంలో ను ఆళ్లగడ్డ లోను వైసిపి ప్రభంజనం సృష్టించాలని పిలుపునిచ్చారు.

# బిజినెస్

## యమహా బైకులపై ఆఫర్లు


హైదరాబాద్,
ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ యమహా మోటర్..ఉగాది పండుగను దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేసిన స్కూటర్లు, మోటర్‌సైకిళ్లపై ప్రత్యేక తగ్గింపు ధరలతో విక్రయించనున్నట్టు ప్రకటించింది.ఆర్15 సిరీస్ వాహనాలపై రూ.6 వేల వరకు తగ్గింపునిస్తున్న సంస్థ..రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్



మాడల్‌పై రూ.7 వేల ప్రయోజనాలు, ఫాస్కినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్‌ను రూ.4,999 డౌన్‌పేమెంట్ చేసి కొనుగోలు చేయవచ్చునని తెలిపింది. అలాగే ఎఫ్‌జెడ్-ఎస్ ఎఫ్ఐ హైబ్రిడ్‌ను రూ.7,999 ముందస్తుగా చెల్లించి కొనుగోలు చేయవచ్చునని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

## మహిళలకు గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

మహిళలకు బంగారం, వెండిలు శుభవార్త వినిపించాయి. ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. భౌగోళిక రాజకీయ పరిణామాలు, అమెరికా డాలర్ విలువ తగ్గడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.నివేదికల అంచనా ప్రకారం.. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా గ్లోబల్ ఆయిల్ సరఫరాపై అనిశ్చితి పెరిగింది. ఈ పరిస్థితి గోల్డ్, సిల్వర్ ధరలపై కూడా ప్రభావం చూపుతోంది. దీంతో విలువైన లోహాల ధరలు స్వల్పంగా తగ్గాయి. ఇరాన్ యుద్ధం కారణంగా గ్లోబల్ టెన్షన్ పెరగడం వల్ల ప్రపంచం వినియోగించే ఆయిల్‌లో దాదాపు నాల్గవ వంతు సరఫరా అడ్డంకులు ఎదుర్కొంటోంది.తాజాగా గురువారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా1090 రూపాయలు తగ్గగా, అదే 22 క్యారెట్ల10 గ్రాములపై 1000 రూపాయలు తగ్గింది.ధరలు తగ్గిన తర్వాత తెలుగు రాష్ట్రాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,62,220 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల



బంగారం ధర 1,48,700 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి విషయానికొస్తే ఇది కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. కిలో వెండిపై ఏకంగా 10,000 రూపాయల వరకు దిగి వచ్చింది. ధర తగ్గిన తర్వాత కిలో గ్రాము ధర 3 లక్షల నుంచి 2,90,000 వరకు దిగి వచ్చింది. అలాగే ఇతర నగరాల్లో 2,80,000 వద్ద కొనసాగుతోంది. అంటే ఇతర నగరాల్లో తక్కువ ధర ఉంది.

## భారీ నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్‌లు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. మరోసారి తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇరాన్ , అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం తీవ్రతరం అవుతుండటం, ఎఫ్ఐఐ ల విక్రయాలు కొనసాగుతుండటం లాంటివి ప్రతికూల ప్రభావం చూపాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు మరోసారి భగ్గుమనడం కూడా సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.దాంతో దేశీయ స్టాక్ మార్కెట్‌లు బేర్ గుప్పిట్లోకి వెళ్లాయి. సందట్లో సడేమియా అన్నట్లు భారత్ సహా 16 దేశాల వాణిజ్య పద్ధతులపై ట్రంప్ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించడంతో కొత్త టారిఫ్ భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఓ





దశలో 900 పాయింట్లకుపైగా పతనమైంది. నిఫ్టీ 23,650 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 76,369.65 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,863.71) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,871.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 829.29 పాయింట్ల నష్టంతో 76,034.42 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 227.70 పాయింట్ల నష్టంతో 23,639.15 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 92.17గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి.

# స్పోర్ట్స్

## చిక్కుల్లో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా

### జాతీయ జెండాను చుట్టుకుని ప్రియురాలితో రొమాన్స్..


టీ20 ప్రపంచకప్ 2026 గ్రాండ్ విక్టరీ తర్వాత సంబరాల్లో మునిగిపోయిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పుడు చట్టపరమైన సమస్యలను చిక్కుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో న్యూజిలాండ్‌పై భారత్ చారిత్రాత్మక విజయం సాధించిన విషయం తెలిసిందే. భారత్ జట్టు మూడోసారి టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడిన వేళ మైదానంలో హార్దిక్ చేసిన కొన్ని పనులు ఈ వివాదానికి దారితీశాయి. మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్యా తన భుజాలపై జాతీయ జెండాను చుట్టుకుని మైదానమంతా పరుగెత్తుతూ సందడి చేశారు. అయితే ఆ తర్వాత తన ప్రియురాలు మహికా శర్మతో కలిసి పోడియంపై పడుకుని వేడుకలు చేసుకున్న సమయంలో కూడా జాతీయ



జెండాను శరీరంపైనే ఉంచుకోవడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఈ విషయంపై పుణేకు చెందిన న్యాయవాది వాజిద్ ఖాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పుణేలోని శివాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆయన సమర్పించిన ఫిర్యాదులో 1971 జాతీయ గౌరవ అవమానాల నిరోధక చట్టం కింద హార్దిక్ ప్రవర్తన జాతీయ పతాకాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. జెండాను ఒంటికి చుట్టుకుని పడుకోవడం, ఆ స్థితిలో అసభ్యంగా ప్రవర్తించడం మువ్వన్నెల జెండా గౌరవాన్ని తగ్గించేలా ఉందని వాజిద్ తన పిటిషన్‌లో ఆరోపించారు. ప్రస్తుతం ఈ ఫిర్యాదుపై పోలీసులు ప్రాథమిక విచారణ జరుపుతున్నారు. సోషల్ మీడియాలో సైతం ఈ ఘటనపై మిశ్రమ స్పందన వచ్చింది. కొందరు పాండ్యాకు మద్దతుగా నిలుస్తుండగా, మరికొందరు దేశానికి ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లు జాతీయ చిహ్నాల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## ట్రోఫీ గెలిచాక గౌతమ్ గంభీర్ చెప్పిన తొలి మాట ఇదే.

టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్లో భారత జట్టు అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత్ మూడోసారి టీ20 వరల్డ్ కప్ ట్రోఫీని సొంతం చేసుకుని కొత్త రికార్డు సృష్టించింది. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో జట్టు విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. ఆ సమయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆటగాళ్లకు ఓ సందేశం ఇచ్చారు.టీ20 వరల్డ్ కప్ ట్రోఫీని టేబుల్‌పై ఉంచి గౌతమ్ గంభీర్ జట్టును ఉద్దేశించి మాట్లాడిన మాటలను సూర్యకుమార్ యాదవ్ వెల్లడించారు. “మన డ్రెస్సింగ్ రూమ్‌లో ఇదే అత్యంత ముఖ్యమైనది. ఇంకేమీ దీనికంటే ముఖ్యమైంది కాదు. మీరు ద్వైపాక్షిక సిరీస్‌లలో వంద మ్యాచ్‌లు గెలిచినా ఎవరు గుర్తు పెట్టుకోరు. కానీ వరల్డ్ కప్ ట్రోఫీని మాత్రం ఎప్పటికీ గుర్తుంచుకుంటారు” అని గంభీర్ అన్నారు.టోర్నమెంట్ ప్రారంభంలో జట్టు ప్రదర్శన చాలా తీవ్రంగా సాగిందని సూర్యకుమార్ యాదవ్ తెలిపారు. మొదటి నాలుగు మ్యాచ్‌లలో ఆటగాళ్లు అంతగా ఫోకస్‌గా ఉండటంతో గంభీర్ నవ్వే అవకాశం కూడా రాలేదని




ఆయన సరదాగా చెప్పారు. అయితే తర్వాత జట్టు అద్భుతంగా బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోర్లు నమోదు చేయడంతో కోచ్ చాలా ఆనందించారని చెప్పారు. కొన్ని మ్యాచ్‌ల్లో భారత్ 250కి పైగా పరుగులు సాధించడం జట్టు దూకుడును చూపించిందని అన్నారు.టీ20 వరల్డ్ కప్‌ను వరుసగా రెండోసారి గెలవడం జట్టుకు గొప్ప అనుభూతినిచ్చిందని సూర్యకుమార్ యాదవ్ చెప్పారు. ఈ విజయం జట్టు కృషి, ప్రణాళికలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందే భారత జట్టు పూర్తి స్థాయి ప్రణాళికతో సిద్ధమైందని సూర్యకుమార్ యాదవ్ వెల్లడించారు.భారతదేశంలో మ్యాచ్‌లు జరగనున్నందున పిచ్ పరిస్థితులు, ఆటతీరు ఎలా ఉండాలో ముందుగానే అర్థం చేసుకున్నామని తెలిపారు. జట్టు సభ్యులు ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా ఆడటం విజయానికి కీలకమైందని ఆయన చెప్పారు.

## ఐపీఎల్ 2026 ఛాంపియన్‌గా ముంబై ఇండియన్స్..

### షెడ్యూల్‌తో బయటపడ్డ నిజం..?





భారత క్రికెట్ నియంత్రణ మండలి ఐపీఎల్ 2026 షెడ్యూల్‌ను ప్రకటించింది. నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రారంభంగా 20 మ్యాచ్‌ల షెడ్యూల్ మాత్రమే వెల్లడించారు. ఈ టోర్నమెంట్ తొలి మ్యాచ్ మార్చి 28న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (=జదీ) జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్ తో తలపడనుంది.

ముంబై ఇండియన్స్ ఛాంపియన్ అవుతుందా..?

ఐపీఎల్ 2026 షెడ్యూల్‌లో ఒక ఆసక్తికర యాదృచ్ఛికం కనిపిస్తోంది. 2017లో కూడా ఐపీఎల్ తొలి మ్యాచ్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్యే జరిగింది. ఆ సీజన్‌లో చివరకు ముంబై ఇండియన్స్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు 2026లో కూడా అదే రెండు జట్లు తొలి మ్యాచ్ ఆడబోతుండటంతో ముంబై ఇండియన్స్ మరోసారి టైటిల్ గెలుస్తుందా అనే చర్చ క్రికెట్ వర్గాల్లో మొదలైంది.






# 6 ప్యాక్ లుక్‌తో ఫ్యాన్స్‌కి షాక్ ఇచ్చిన చైతు

## 'వృష కర్మ' కోసం బీస్ట్ మోడ్‌లోకి మారిన నాగ చైతన్య ..

అక్కినేని వారసుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం వరుసగా వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన హీరోగా తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం వృషకర్మపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుండగా, టాలెంటెడ్ దర్శకుడుకార్తీక్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృష కర్మ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమాలో నాగ చైతన్య పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది.తాజాగా నాగ చైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. "దీవఅఅస్త్రూాతీయబఅ" అనే క్యాప్షన్‌తో ఆయన జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో చైతు 6 ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా ఈ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ-గ్లామరస్ లుక్‌లో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం మాత్రం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్ లుక్‌లోకి మారడం విశేషంగా మారింది. నాగ చైతన్య ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హీరో సుశాంత్ వంటి సెలబ్రిటీలు కూడా ఈ పోస్ట్‌పై స్పందించగా, వేలాది మంది అభిమానులు ఫైర్ ఎమోజీలు, లైక్స్‌తో కామెంట్స్ సెక్షన్‌ను హోరెత్తించారు. "అన్నా నీ మూవీ కోసం వెయిటింగ్", "వృషకర్మ ఇన్ యాక్షన్", "చైతు ట్రాన్స్‌ఫర్మేషన్ సూపర్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అలాగే ఈ కొత్త లుక్‌కు కారణమైన ఫిట్‌నెస్ ట్రైనర్ కూడా స్పందిస్తూ, "నీ ఈ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో నా వంతు పాత్ర ఉన్నందుకు సంతోషంగా ఉంది" అని రిప్లై ఇవ్వడం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. ఇదిలా ఉండగా నాగ చైతన్య సెట్స్‌కి సంబంధించిన మరికొన్ని ఫోటోలు కూడా షేర్ చేశారు. షూటింగ్ లొకేషన్స్‌లో తీసిన ఈ చిత్రాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వృష కర్మ' సినిమాపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.

# ఆసక్తికరంగా 'దీవాన' టీజర్

## ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు!..

టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా "ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు" మరియు "అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా" వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు.ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది.

# హిట్ కోసం ఎదురుచూస్తున్న బ్యూటీ..

చాలా మంది ముద్దుగుమ్మలు సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటారు. ఈ మధ్య కాలంలో సినిమాల్లో హీరోయిన్స్ పాత్రలు చాలా వరకు తక్కువ ఉంటున్నాయి. దాంతో సినిమాలతో పాటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. రకరకాల ఫోటో షూట్స్, వీడియోలతో అభిమానులను కవ్విస్తున్నారు.అలాంటి వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. టాలీవుడ్‌లో ఇప్పుడిప్పుడే హీరోయిన్‌గా మంచి గుర్తుంపు తెచ్చుకుంటుంది ఈ చిన్నది విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇక సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఈ చిన్నది. రోజు రోజుకు గ్లామర్ డోస్ పెంచేస్తూ నెటిజన్స్‌ను దర్శక నిర్మాతలను ఆకర్షిస్తుంది.పై ఫోటో క్యూట్ లుక్‌లో కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? చేసింది తక్కువ సినిమాలే కానీ క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసుకుంది. గ్లామర్ డోస్ తో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తున్న ఈ హీరోయిన్ ఎవరో కనిపెట్టారా.? ఆమె మరెవరో కాదు టాలీవుడ్ క్రేజీ బ్యూటీ.. తెలుగమ్మాయి అనన్య నాగళ్ల.ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ బిగినింగ్ లో చిన్న చిన్న పాత్రలు చేసింది అనన్య. మల్లేశం సినిమాతో హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. మల్లేశం సినిమాలో అనన్య తన నటనతో ఆకట్టుకుంది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్‌తో మంచి క్రేజ్ తెచ్చుకుంది.బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూనే ఉంది అనన్య. కానీ ఆ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర అంతగా ప్రభావం చూపలేకపోతున్నాయి. ప్రస్తుతం అనన్య భారీ ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో అనన్య చేసే రచ్చ అంతా ఇంతా కాదు. గ్లామర్ డోస్ పెంచి కుర్రాళ్లను కవ్విస్తుంది అనన్య. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ నెటిజన్స్ కు కిర్రెక్కిస్తున్నాయి.





# కీరవాణి కొడుకుతో పీకల్లోతు ప్రేమ...

## బలగం హీరోయిన్ పెళ్లి వార్తలు వైరల్

తెలుగు సినీ పరిశ్రమలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న కావ్య కళ్యాణ్ రామ్ ఆ తర్వాత హీరోయిన్‌గా మారి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చిన్నప్పుడే పలు సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, పెద్దయ్యాక హీరోయిన్‌గా కూడా వరుస అవకాశాలు అందుకుంటోంది. హీరోయిన్‌గా ఆమె చేసిన మసూద, బలగం, ఉస్తాద్ వంటి సినిమాలు మంచి గుర్తింపు తెచ్చి పెట్టాయి. ముఖ్యంగా 'బలగం' సినిమా భారీ విజయాన్ని సాధించడంతో కావ్యకు మరింత క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం కూడా ఆమె పలు కొత్త ప్రాజెక్టులతో బిజీగా ఉంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా కావ్య చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తరచూ తన ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ అభిమానులతో టచ్‌లో ఉంటోంది. ఆమె పోస్ట్ చేసే ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.ఇదిలా ఉంటే ప్రస్తుతం కావ్య కళ్యాణ్ రామ్ పెళ్లి గురించి టాలీవుడ్‌లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పెద్ద కుమారుడు, గాయకుడు ,సంగీత దర్శకుడు కాళ భైరవతో కావ్య ప్రేమలో ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. కాల భైరవ మొదట గాయకుడిగా తన కెరీర్‌ను ప్రారంభించి మంచి గుర్తింపు సంపాదించాడు. తర్వాత సంగీత దర్శకుడిగా కూడా తన ప్రతిభను చూపిస్తూ వరుసగా సినిమాలకు సంగీతం అందిస్తున్నాడు. తన ప్రత్యేక శైలితో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ టాలీవుడ్‌లో మంచి స్థానం సంపాదించుకుంటున్నాడు. ఇక గత కొన్నేళ్లుగా కాల భైరవ మరియు కావ్య కళ్యాణ్ రామ్ మధ్య స్నేహం ప్రేమగా మారిందని టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. వీరిద్దరూ చాలా కాలంగా డేటింగ్ చేస్తున్నారని, ఇప్పటికే ఇరు కుటుంబాలు కూడా వారి ప్రేమను అంగీకరించాయని వార్తలు వస్తున్నాయి. ఇక ఈ ఏడాదిలోనే వీరి పెళ్లి జరిగే అవకాశం ఉందని కూడా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కీరవాణి కుటుంబంలో మరో పెళ్లి కూడా జరిగింది. ఆయన చిన్న కుమారుడు సింహా కోడూరి ప్రముఖ నటుడు మురళీ మోహన్ మనవరాలిని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు పెద్ద కుమారుడు కాల భైరవ పెళ్లి కూడా జరగబోతుందన్న వార్తలు వినిపిస్తుండటంతో ఈ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఇప్పటివరకు ఈ వార్తలపై కావ్య కళ్యాణ్ రామ్ లేదా కాల భైరవ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో వీరి ప్రేమ, పెళ్లి వార్తలు నిజమా కాదా అన్నది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# నాకు ఎక్కువగా అలాంటి పాత్రలే వస్తున్నాయి.

## నటి హరితేజ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



తెలుగు ప్రేక్షకులకు హరితేజ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సీరియల్స్ ద్వారా మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈమె.. పలు టీవీషోలో కనిపించి మెప్పించింది. అలాగే సినిమాలతో పాటు బిగ్ బాస్ గేమ్ షోలోనూ కనిపించి ఆకట్టుకుంది. మనసు మమత, రక్త సంబంధం, అభిషేకం, తాళి కట్టు శుభవేళ, శివరంజని, కన్యాదానం ఇలా పలు సీరియల్స్ లో నటించింది హరితేజ. అలాగే సినిమాల్లోనూ చక్కటి పాత్రలు చేసి మెప్పించింది. ముఖ్యంగా అ ఆ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అఆ సినిమాతో వెండితెర పై మంచి గుర్తింపు తెచ్చుకుంది హరితేజ. ఈ సినిమాలో హీరోయిన్ సమంత పనిమనిషిగా నటించింది. అలాగే తన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకుంది హరితేజ.ప్రస్తుతం లేచింది మహిళా లోకం అనే సినిమాలో నటిస్తుంది హరితేజ. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ లో ఆమె మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. మీరు చాలా సినిమాల్లో పనిమనిషి పాత్రల్లోనే కనిపిస్తున్నారు. దానికి ఏదైనా ప్రత్యేకమైన కారణం ఉందా.? అని ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు ఆమె ఆసక్తికర సమాధానం తెలిపారు. ఆ పాత్రకు తాను బ్రాండ్ అంబాసిడర్‌లా మారిపోయానని సరదాగా అన్నారు హరితేజ, కాగా చాలా మంది రచయితలు ఆ పాత్రలు రాస్తున్నప్పుడు నన్నే ఊహించుకుని రాస్తున్నారు. వాళ్లు ఆలోచన మార్చితే నా పాత్రలు కూడా మారుతాయి చెప్పుకొచ్చింది హరితేజ. అలాగే తాను ఇటీవలే వేరే పాత్రలు కూడా చేశానని తెలిపింది.. అయితే ఒక పాత్రతో ముద్రపడితే దాన్ని మార్చుకోవడం కష్టమే.. జనాలకు అలానే ముద్రపడిపోతాము.. ఇక పై ఇలాంటి పాత్రలు తగ్గిపోవచ్చు అని తెలిపింది హరితేజ. అదేవిధంగా ఒకేరకమైన పాత్రలు చేయాలని నేను ఎప్పుడూ ఫిక్స్ అవ్వను.. ఏపాత్ర వచ్చినా దానికి న్యాయం చేయాలనే చూస్తాను.. ఇతర పాత్రలు వస్తే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపింది హరితేజ.

Printer. Publisher and owned by Dr k Soumya, and printed it kalanjali offset printers, shop no.23, sowjanya complex, N.K road , Srinivas Nagar, nandyal-518501 shop no 7, Sai revenue complex, mro office complex, nandyal town -518501 nandyal district (AP) editor: Dr k Sowmya. Email: editor@dream Times.in, editor@dream Times.co.in, cell:8500066609,RNI NO:APTEL 2021/81831